# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES


## కనిపించే దైవం కేసీఆర్..

పాండురంగ దేవుడు పైనున్నడు. కానీ.. కనిపించే దైవం కేసీఆర్ మన ముందున్నడు. ముథోల్ నియోజకవర్గానికి అడిగినవన్నీ సమకూర్చారు. కొన్ని మిగిలున్నాయి. వాటిని మీ ముందుంచుతున్న. గుండేగాం ముంపు గ్రామానికి విడుదలైన రూ.90 కోట్లను విడుదల చేయాలి. 28వ ప్యాకేజీ పనులను టెండరు పిలిచి పనులు చేయించాలి. సిరాల ప్రాజెక్టు కింద పంట నష్టం రూ.11 కోట్లు అని అంచనా వేశాం. వీటితోపాటు ఎనిమిది చిన్న ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలి. గడ్డెన్నవాగు ప్రాజెక్టు లైనింగ్ మిగిలిన పనులు పూర్తి చేయాలి. బాసర ఆలయాభివృద్ధికి రూ. 50 కోట్లు ఇచ్చారు. ఇంకా రూ. 100 కోట్లు ఇవ్వాలి. గృహలక్ష్మి కింద మరో 2 వేల ఇండ్లు మంజూరు చేయాలి. మరో 500 దళితబంధు ఇవ్వాలి. ఎస్టీ గిరి వికాస్ గృహాలు, బాలికల రెసిడెన్షియల్, ఐటీ కాలేజీ మంజూరు చేయాలి. మహారాష్ట్రకు చెందిన ఎస్టీలు 30 ఏండ్లుగా తెలంగాణలో ఉంటున్నారు. వారికి ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి. **- ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి**



**అందరికీ వందనం :** భైంసా ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి

భైంసా పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనసందోహానికి నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్



**చిన్నారి మురిపెం**

గులాబీ టోపీ, మెడలో కండువాతో చప్పట్లు కొడుతున్న పాప

# ప్రశాంతంగా ఉండాలా..
# నెత్తురు పారాలా..

## భైంసా అంటేనే ఏదో యుద్ధం అన్నట్లు చిత్రీకరిస్తున్నరు..

- అన్ని కులాలు, మతాలను కలుపుకొని బీఆర్ఎస్ ముందుకుపోతున్నది..
- మనకు కులం లేదు, మతం లేదు తెలంగాణ ప్రజలందరూ మన బిడ్డలే..
- బాసర సరస్వతీ ఆలయానికి ఎన్ని నిధులంటే అన్ని ఇస్తాం..
- 4 వేల ఎకరాలకు నీరందించే గడ్డెన్నవాగును 12 వేల ఎకరాలకు పెంచాం..
- ఎస్సారెస్పీ లిఫ్ట్‌తో ముథోల్, తానూర్, లోకేశ్వరం మండలాల్లో 50 వేల ఎకరాలకు నీళ్లు
- కొత్త బీడీ కార్మికులకు పింఛన్లు ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం రాగానే పరిశీలిస్తాం..
- బీఆర్ఎస్‌కు ఓటు వేసి.. ముథోల్‌లో విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి..
- భైంసా 'ప్రజా ఆశీర్వాద సభ'లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

..2, 4, 5లో



సీఎం కేసీఆర్ చిత్రపటంతో యువకుడు

**'భైంసా, ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్,** హైదరాబాద్‌లలో హిందూ, ముస్లింలు ఉన్నరు. వందల ఏండ్లుగా ఎవరికీ తోచినపని వారు చేసుకుంటూ కలిసి బతుకుతున్నరు. భైంసాలో కొట్టుకు చస్తరు, తన్నుకు చస్తరు అని అబద్ధాలు చెప్పి మత పిచ్చి లేపుతున్నరు. అదేదో యుద్ధం అన్నట్టు చిత్రీకరిస్తున్నరు.' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. నిర్మల్ జిల్లా భైంసాలో శుక్రవారం నిర్వహించిన ముథోల్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ'కు హాజరై ప్రసంగించారు. బీఆర్ఎస్ సర్కారు అన్ని మతాలు, కులాలను కలుపుకొని ముందుకు పోతున్నదన్నారు. ఈ పదేండ్ల పాలనలో ఒక్కనాడు కర్ఫ్యూ లేదు, లాఠీచార్జి లేదని గుర్తు చేశారు. ఇలా తెలంగాణ ప్రశాంతంగా ఉండాలా.. మత పిచ్చి మంటలతోని నెత్తురు పారాలా.. ఒక్కసారి ప్రజలారా ఆలోచించాలని కోరారు. బాసర సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రానికి ఇప్పటికే రూ.50 కోట్లు ఇచ్చాం. ఇంకా ఎన్ని నిధులైనా ఇస్తామని హామీ ఇచ్చారు. గడ్డెన్నవాగును బాగు చేయడంతో నాలుగు వేల ఎకరాలు పారేది.. ప్రస్తుతం 12 వేల ఎకరాలు పారుతున్నదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే మీకెందుకు వేయాలని నిలదీయాలని సూచించారు. ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపోళ్లను ప్రశ్నించాలని పేర్కొన్నారు.

**- మంచిర్యాల, నవంబర్ 3(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## తొలిరోజు 11

### నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**అసెంబ్లీ ఎన్నికల** నోటిఫికేషన్ వెలువడడంతో శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలిరోజు ఖానాపూర్ నియోజకవర్గం నుంచి ఒకటి, ఆదిలాబాద్ నుంచి ఇండిపెండెంట్‌గా అన్నం దేవేందర్, చెన్నూర్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి సోగాల సంజీవ్, ఇండిపెండెంట్‌గా సోగాల సంజీవ్, బెల్లంపల్లిలో బీజేపీ అభ్యర్థిగా అమురాజుల శ్రీదేవి, మంచిర్యాలలో విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా గొర్లపల్లి సురేశ్, నిర్మల్‌లో బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి(2 సెట్లు), ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి శేక్ హైదర్, మథోల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నారాయణరావు పటేల్, ఖానాపూర్‌లో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి కుతాటి విజయ, సిర్పూర్(టీ) నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రావి శ్రీనివాస్ తరపున ఒక నామినేషన్ దాఖలైంది.

**- ఆదిలాబాద్, నవంబర్ 3(నమస్తే తెలంగాణ)**